

# రామాయణాన్ని మించి(గి)న పిడకలవేట

తెల్కపల్లి వెంకటలక్ష్మీనారాయణ శర్మ

అదొక కాలేజి... జులై నెల మొదటి రోజులు. విద్యార్థులంతా అడ్మిషన్ల కోసం ప్రయత్నాల్జేస్తున్నారు. రఘు బి. యస్సీలో సీటుకోసం యీ కాలేజి కొచ్చాడు. రఘు నాన్నగారికి మధ్య యీ వూరికి ట్రాన్స్‌ఫర్ గవటంతో రఘు యీ కాలేజీలో అడ్మిషన్‌కోసం రెండు రోజుల క్రితం మాత్రమే అప్లికేషనిచ్చాడు. సీట్లు లభించినవారి పేర్లు యివ్వాళ కడతారని చెప్పటంవల్ల రఘు కాలేజీ కొచ్చాడు.

ఆఫీసుకు ముందున్న వరండా అంతా విద్యార్థులతో కోలాహలంగా వున్నది. కిటికీలలోంచి లోపలవున్న గుమాస్తాలను జూస్తూ వారిని ప్రసన్నం జేసుకోవాలని వాళ్ళు కిటికీలవైపు జూసినప్పుడల్లా విద్యార్థులు నవ్వు ముఖాలోత్తో వాళ్ళ వంక జూస్తున్నారు. ఏ విషయంలోనయినా కాలేజీ మొత్తాన్ని అదరగొట్టగలిగిన విద్యార్థులు యీ అడ్మిషన్ విషయంలో మాత్రం చాలా జాగ్రత్తగా మసలుకొంటారు. (ఈ తంతు అయిన తర్వాత వాళ్ళ శక్తి చూడాలి!) ఈ అవకాశాన్ని జారవిడుచుకోకుండా లోపలున్న గుమాస్తాలు తమ శక్తిని, తమ విజ్ఞానాన్ని విద్యార్థులకు చూపించి 'ఔను' అనిపించుకుంటూ వుంటారు.

అలాంటి గుమాస్తాయే రంగస్వామి. కిటికీ తలుపులు మెల్లగాదీసి క్యాష్‌బాక్సు బయటకు తీసి యెదురుగావున్న జూనియర్ గుమాస్తాతో—

'...ఇందిరాగాంధీగారు చేసినపని కరెక్టు. నిన్నొక్కళ్ళే చూస్తున్నా నిట్లా వాట్లాడే వాణ్ణి...రష్యాతో ఒప్పందం మాటేమిటి? బంగ్లాదేశ్ వ్యవహారంలో యెంత బ్రహ్మాండంగా ప్రకటనల్జేస్తున్నారో మాశావా...' అన్నాడు రంగస్వామి.

'అది కాదన్నేదు...కానీ మిగతా విష

యూల్లో...' అంటున్నాడవతలి గుమాస్తా.

'ఏం...మిగతా విషయాలకేమొచ్చింది... ఒక్క తప్పు చూపించు...' అని గుమాస్తాతో అని, విద్యార్థివేపు తిరిగి,

'రెండు రూపాయ లివ్వు: చిల్లర లేదు' అని పది రూపాయల కాగితం తిరిగి యిచ్చేశాడు రంగస్వామి

విద్యార్థి పరిస్థితి యిరకాటంలో పడ్డది. చిల్లరకోసం యిప్పుడు బయటకు వెడితే మళ్లీ వొచ్చి ఆ 'క్యూ' చివర నిలబడాలి. అందుకే

'చిల్లర లేదండి...' అని నెమ్మదిగా చెప్పాడు.

అవతలి గుమాస్తా రంగస్వామితో చెప్పటం సాగించాడు:

'ఒకటేమిటి...బోలు తప్పుల్జూపిస్తాను' అంటూ,

రంగస్వామి పుస్తకంలో వ్రాయటం ఆపి—

'బోలెడా?! ... చూడండీ మనిషిని' అంటూ విద్యార్థివంక చూశాడు. విద్యార్థి అవకాశాన్ని వదలుకోదల్చుకోలేదు. అందుకే—

'ఎవరండీ తప్పులనేది?!' అని రంగస్వామి తరఫున వకాల్తా పుచ్చుకుని 'నీకేం తెల్సునన్న'ట్లు అవతలి గుమాస్తావంక చూస్తూ నవ్వాడు విద్యార్థి. రంగస్వామి కూడా నవ్వుతూ విద్యార్థి చేతిలోని పది రూపాయల కాగితం తీసుకుని, ఎనిమిది రూపాయల చిల్లర తిరిగి యిచ్చాడు.

...రఘు నోటీసు బోర్డు వద్దకు వెళ్లాడు ... ఎంతో ఆతృత, ఆదుర్దాలతో నోటీసుబోర్డువంక చూస్తున్నాడు. రఘుకు డెబ్బైయారు శాతం మార్కులొచ్చినయ్. మెడిసిన్‌కు అప్లయ్ చేద్దామనే ఆలోచన వచ్చినా ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఆ ప్రయత్నం విరమించాడు. ఇప్పుడీ కాలేజీలో బి యస్సీ క్లాసులో సీటు రాకపోతే తను మరో వూరువెళ్లి చదవాలంటే ఆర్థికంగా కొన్ని తిప్పలు పడాలి... ఈ ఆలోచనలతో కంగారుగా నోటీసుబోర్డు వంక చూస్తున్నాడు రఘు...లిస్టు కనిపించింది... కానీ రఘుపేరు మాత్రం కనిపించలేదు.

రఘు అప్లికేషన్‌తోబాటు ఆ చివరి రోజున మరో అప్లికేషన్ వచ్చింది. అది సుబ్బారావు పెట్టిన అప్లికేషన్. సుబ్బారావు కొన్ని ఆటల్లోనూ, ఎన్. సి. సి. కేంపుల్లోనూ చాలా హుషారిగా తిరుగుతూ వుంటాడు. అతగాడి చుట్టూ యెప్పుడూ పెద్ద 'గ్యాంగ్' వుంటుంది.

ఒక సంవత్సరం సెప్టెంబరు పరీక్షల్లో ఆ కాలేజీకి పై వూరి నుంచొచ్చిన ఒక ప్రయివేటు కేండిడేటు పుస్తకం తీసి కాపీ కొట్టటం మొదలుపెట్టాడు. చీఫ్ సూపర్‌వైజర్ కాపీ పట్టుకుని యింకేమీ చెయ్యకుండా బయటకు మాత్రం వెళ్లిపొమ్మన్నాడు' అందుకా విద్యార్థి చీఫ్ సూపర్‌వైజర్‌గా వున్న ప్రిన్సిపాల్‌గారి వైపు కత్తి చూపిస్తూ—

'బయటి కొస్తావుగా' అంటూ బయటకొచ్చి గేటుదగ్గర కాపలా వేశాడు. అప్పుడు ప్రిన్సిపాల్‌గారు గజేంద్రుడిలా వృత్తినే మొరపెట్టుకోకుండా ఒక మనిషిని సుబ్బారావు కోసం పంపాడు. సుబ్బారావు విష్ణుమూర్తిలా చేతులూగించుకుంటూ కాకుండా పది పదిహేనుమందిని సైకిళ్ళ మీద వెంటేసుకుని కాలేజీ కొచ్చాడు.

పరీక్షల కొచ్చిన ఆ ప్రయివేటు కాండిడేటు చొక్కాపట్టుకుని—

'ఏంరా?...యీ వూరి నుంచి ప్రాణాల్తో బయటపడాలని లేదా... మా మాస్టార్ని భయపెట్టటానికి నువ్వెవడవురా (ఆ పని మేం చెయ్యాలి గాని!!)' అంటూ నాలుగు వడ్డించాడు.

అలాంటి ఆపద్బాంధవుడు సుబ్బారావు ప్రిన్సిపాల్ దగ్గరికివెళ్లి 'బి. యస్సీలో చేరదామనుకుంటున్నానండి' అన్నాడు.

'అదెందుకోయ్ సుబ్రావ్? ప్రాక్టికల్సూ అవీ చాలా జాగ్రత్తగా వుండాలి మొదట్నుంచీ; అది నీకు సరిపడదు ... ఆర్ట్సు తీసుకోరాదూ?' అన్నారు ప్రిన్సిపాల్‌గారు.

'ఏదోలెండి ... మా అన్నయ్య తీసుకోమన్నాడు ... అందుకని బి.యస్సీలోనే చేర్తాను' అన్నాడు.

ప్రిన్సిపాల్‌గారి అసలు బాధేమిటంటే— సుబ్బారావు ప్రీయూనివర్సిటీ క్లాసు 'అత్తెసరు' మార్కుల్తో పేసయ్యాడు. అతగాడికంతకంటే యెక్కువెలా వస్తయ్?! పరీక్షల ముందు అందరూ లెక్చరర్లని ముఖ్యమైన ప్రశ్నల గురించి అడుగుతుంటే సుబ్బారావు 'మాస్టారూ! మోడరేషన్ బోర్డనేదొకటుందిట... దాని విధులేమిటి?' అని అడిగేవాడు. అవన్నీ తెలుసుకుని 'అయితే ముప్ఫై మార్కులు తెచ్చుకుంటే చాలుగదా' అనేవాడు.

ప్రిన్సిపాల్‌గారికి రఘుకూ, సుబ్బారావుకూ యిద్దరికీ సీట్లు యివ్వటం కుదర్లేదు. ఈ కాలేజీలో లేబొరేటరి సౌకర్యాలు లేవని బి. యస్సీలో సీట్లు పెంచేందుకు యూనివర్సిటీవారు రెండేళ్ల నుంచి కాలేజీ పోరుతున్నా వొప్పుకోవటం లేదు. వాటన్నిటి ఫలితం — ముప్ఫై అయిదు మార్కులొచ్చిన సుబ్బారావుకి సీటొచ్చింది; డెబ్బై ఆరు మార్కులొచ్చిన రఘుకు దొరకలేదు. కాలేజీలో ఆటల శ్రేయస్సు దృష్ట్యా సుబ్బారావుకు సీటు యిచ్చి తీరాలి అని ప్రిన్సిపాల్‌గారు సుబ్బారావు అప్లికేషన్ మీద వ్రాశారు.

* * *

రాజారావ్ పదిన్నరకు ఆఫీసు కొచ్చాడు. రాజారావెప్పుడాఫీసు కొచ్చినా, అసలు రాకపోయినా కూడా ఫరవాలేదు. 'అతనికేం! బంగారుపిచ్చుక!!' అని అనుకుంటాడు ఆఫీసులో అందరూ. అతగాడి ఆఫీసులో చేసేది చిన్న వుద్యోగమే. అయినా ఆఫీసుకంతకూ హెడ్ అయిన పై ఆఫీసరు కూడా లేని కారు రాజారావ్‌కుంది. తాతలూ, తండ్రులూ కొన్ని మెట్లు కడితే పై మెట్లు కట్టుకోవటం చాలా సులభం. రాజారావుకిలాంటి మెట్లు పరపతి రూపంలోనూ, కారు రూపంలోనూ కట్టించి యిచ్చారు అతని వాళ్ళు. పరపతి తండ్రి నుంచయితే కారు మామగార్నగ్గర్నుంచొచ్చింది.

'నేంజేసే వుద్యోగానికి కార్లో రావటానికి నామర్దాగా వుంది. పైపోస్టిప్పించండి; లేకపోతే రిజైన్ జేసి పోదామనుకుంటున్నాను' అన్నాడు రాజారావొకసారి పై ఆఫీసర్ని కార్లో యెక్కడికో తీసుకువెడుతూ.

ఆ సంవత్సరం వచ్చిన వేకెన్సీలో రాజారావ్‌ని తప్పకుండా ప్రమోట్ చెయ్యాలని ఆఫీసరుగారు రికమెండ్ చేశాడు. 'హి యీజ్ యిన్ డిస్పెన్సబుల్' అని కూడా వ్రాశాడు. ఆఫీసరు వ్రాసిన దాంట్లో అబద్ధమేం లేదు. రాజారావు తప్పని సరిగా కావాలి. కానీ యెవరికి? ఆఫీసుకా? ఆఫీసరుకా?! రాజారావు ద్వారా లభించే విదేశీ పానీయాలకూ, అమ్మాయి

ఆ ఆఫీసరు బాగా అలవాటు పడ్డాడు. అందుకనే డిపార్టుమెంటు వాళ్ళన్నీ విధిలో లేపి అడిగినా తప్పు చెప్పని, ఉద్యోగంలో వేయి తిరిగినవాడని ప్రసిద్ధి కెక్కిన రంగారావు యింకా అట్లాగే వున్నా, రాజారావు తనకొక్కడికే కేటాయించబడిన ఒక గదిలో కూర్చుని 'బజ్జరు' నొక్కుతూ వున్నాడిప్పుడు. అది నొక్కుతూ 'కారున్నందుకు యిప్పుడొచ్చింది అందం' అని అనుకుంటూ వుంటాడు.

* *

కైలాసనాథరావుగారికి రాజకీయాలంటే యిష్టంలేదు. ఆయన యూనివర్సిటీలో రిసెర్చి చేస్తున్న రోజుల నుంచి విద్యుత్ సరఫరా విషయంలో యీ దేశంలో నూతన శకారంభం కావించాలని కలలుకంటూ వుండేవాడు. రాజాశ్రయం లేకపోతే యే విద్య అయినా రాణించదనే విషయం గ్రహించి, కొందరు మంత్రులను కలుసుకున్నారు గాని అనివార్య కారణాలవల్ల యీ కార్యక్రమం యిరవై యేళ్ళనుంచీ వాయిదాపడుతూనే వచ్చింది. చివరకు తనే ఎలక్షన్లలో నిలబడి అసెంబ్లీ సభ్యునిగా ఎన్నికయ్యారు. వీరి ప్రయత్నాలకు సుముఖంగా వున్న ముఖ్యమంత్రి ఒకానొక అవకాశాన్ని పురస్కరించుకుని మంత్రి మండలి విస్తీర్ణం చేస్తూ కైలాసనాథరావుగారి అభిమాన విషయమైన విద్యుత్ సరఫరా శాఖను వారికే అప్పగించారు.

కైలాసనాథరావుగారు నిద్రాహారాలు మాని ఆరు నెలలు వివిధశాఖలలోని యింజనీర్లతో సంప్రదించి రాష్ట్రానికంతటికీ మేలు కలిగించే ఒక బృహత్పథకాన్ని రూపొందించారు. ఆయనతో కలిసి పనిజేసిన యింజనీర్లందరూ 'యిన్నాళ్ళకు మన లాంగ్వేజి అర్థంజేసుకునే వ్యక్తి దొరికాడు గదా' అని సంతోషించారు. 'బ్లూ ప్రింటు' సిద్ధమవుతున్న రోజుల్లో ఒకరోజున హఠాత్తుగా కైలాసనాథరావుగారికి పైవారినుంచి ట్రంక్ కాల్ వచ్చింది. పార్టీలోని ఒక వ్యక్తి కైలాసనాథరావుగారి శాఖమీద మోజు పడుతున్నాడట. అతగాడికి బోలెడు ముఠా వుందిట.

'కావాల్సింది మంత్రిపదవి కదా ... మరో శాఖ యిస్తాన'న్నా యీ బలవంతుడు

# రావహాయకాన్ని ...

ఒప్పుకోలేదు. అందుక్కారణం లేకపోలేదు. కైలాసనాథరావు తన పథకానికి 'బ్లూ ప్రింటు' తయారు జేస్తున్నప్పుడు నోరు మెదపకుండా, అన్నిటికీ తలూపుతూ పార్టీలు జరిపించేటప్పుడు మాత్రం యెంతో వుత్సాహం చూపించిన అయిదారుగురు సివిల్ ఇంజనీర్లు యీ బలవంతుడైన వ్యక్తికి దగ్గిరవాళ్లు. వీరి క్షేమందృష్ట్యా యితగాడు తనకు కైలాసనాథరావు శాఖ మాత్రమే కావాలని మొరాయించాడు.

రాజధాని నగరంలోని పెద్ద కైలాసనాథరావుతో—'నీకు మరో శాఖ యిస్తాను... పార్టీ క్షేమందృష్ట్యా యీ మార్పుకు నువ్వొప్పుకోవాలి' అన్నాడు. కైలాసనాథరావు తన అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేశాడు.

* *

రాజారావుకూ, నారాయణరెడ్డికీ చిన్నప్పటినుంచీ నాటకాలంటే యిష్టం. కళాసేవ చెయ్యాలనే ఆవేశం, తపన వాళ్ళకెప్పుడూ వున్నాయ్. వీరిద్దరిదృష్టి యీ మధ్యనే సినిమారంగంపై బడింది. మంచి కథ తీసుకుని నటీనటుల నటనాశక్తికి పరీక్షపెట్టే పాత్రలను సృష్టించి సినిమా ప్రపంచంలోకి అడుగుపెట్టారు మిత్రులిద్దరూ. అడుగుపెట్టిన మర్రోజున నారాయణరెడ్డికో ఆలోచన వచ్చింది. 'ఏ పరిశ్రమలోనయినా దరఖాస్తులు పెట్టుకోందే యెన్నికజేయటం జరగదు కదా? మరి యీ సినిమా పరిశ్రమలో మాత్రం నటీనటులను దరఖాస్తులద్వారా గాక మరో విధంగా యెందుకు యెన్నుకోవాలి?' అని ప్రశ్నించుకుని దినపత్రికలలో ఒక ప్రకటన జేశాడు. ఆ ప్రకటన సారాంశం యిది:

'ఒక సరిక్రొత్త చిత్ర నిర్మాణంలోవున్న నిర్మాతలు నటానుభవమే గాకుండా నటనా సామర్థ్యం కూడా వున్న నటీనటుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు. ప్రస్తుతం పరిశ్రమలోవున్న నటీనటులే గాక క్రొత్తవారు కూడా తమ దరఖాస్తులు పంపుకొనవచ్చును.'

దరఖాస్తులన్నీ క్రొత్తవారి వద్దనుంచే వచ్చాయ్. సినిమా ప్రపంచంలో పాతవారైన వాళ్ళూ, పాతుకుపోయినవాళ్ళూ — వీరెవ్వరూ అప్లయ్ చేయలేదు. కాని ఒకరోజున ఒకతను నారాయణరెడ్డి ఆఫీసుకొచ్చాడు. ఇతగాడు రెండేళ్ళ క్రితమే సినిమాల్లో చేరి, 'వర్ధమాన హీరో' అని పత్రికలచేత ప్రశంసింప బడుతున్నాడు. అతగాడొచ్చి నారాయణరెడ్డితో అన్నాడు:

'మీ చిత్రంలో నా నటనా సామర్థ్యాన్ని పరీక్షించే పాత్ర వుంటే తప్పకుండా నాకివ్వండి. అలాంటివి దొరకుతయ్యని యీ పరిశ్రమకొచ్చాను. ఇంతవరకూ దొరకలేదు. ఇక ముందు దొరుకుతయ్యన్న నమ్మకం కూడా పోతోంది. నేను దరఖాస్తు పెట్టుకోలేదు; అలా పెట్టుకున్నానని తెలిస్తే యీ పరిశ్రమలో నాకు పుట్టగతులుండవ్' అని.

ఇతగాడు ఒక వారంరోజులు అందులోని నాయకుని పాత్రను నటించి చూపించాడు. రాజారావుకూ, నారాయణరెడ్డికీ యితగాడి నటన నచ్చింది. ఎంతో సహజంగా నటిస్తున్నాడు. మర్రోజున డిస్ట్రిబ్యూటర్‌ను కలుసుకున్నారు. ఇద్దరూ రెండు లక్షలు తెచ్చారని తెలుసుకున్న డిస్ట్రిబ్యూటర్—

'హీరోగా యెవర్ని పెట్టుకుందాం?' అన్నాడు.

నిర్మాతలు తమ అభిప్రాయం చెప్పారు. డిస్ట్రిబ్యూటర్ వీళ్ళకేం సమాధానం యివ్వకుండా వీళ్ళని నెలరోజులు హోటల్లో వుంచాడు. తర్వాత—

'హీరో వేషానికి మన పెద్దాయనొప్పుకున్నారు. కథ పట్టుకెళ్ళి ఆయనకు వినిపిద్దాం. పిక్చరుకు కనకవర్షమే!' అన్నాడు డిస్ట్రిబ్యూటరు పొట్ట యెగరవేసి నవ్వుతూ.

'కనకవర్షం వొద్దు; యేమీవొద్దు. ప్రయోజనాత్మక చిత్రం తీద్దామనే ప్రయోగంలోవున్నాం...మళయాళీ పిక్చర్లు బాగా తీస్తున్నారు. కన్నడంలో కూడా యేడాదికో రెండో మూడో మంచివొస్తున్నాయ్ యీ మధ్య...అందుకని యీ తమిళ...' అంటున్న నారాయణరెడ్డి కడ్డొచ్చి—

'ఆ...ఆయనకూడా ఆ వుద్దేశ్యంలోనే వున్నారు...పైగా ఆయనకున్న పాపులారిటీ గ్లామర్ యెవరికున్నాయ్? అయన మన చిత్రంలో వేస్తున్నందుకు మనం యెగిరి గంతెయ్యాలి...యెగరండి...అలా యెగర్లేదని తెలిస్తే ఆయన పిక్చర్లో వెయ్యనంటాడు' అని ఆర్ప్రతి విన్యాసంలో యెగిరి ఆ పను


మానవ సేవయే మా లక్ష్యం !
ఉచిత సత్ సాహిత్యం కోసం
ధర్మవిజయము కేంద్రం
పి. బి. 1654, సికింద్రాబాదు—3.

వాయిదాల పదతిపై ట్రాన్‌సిస్టరు
ఇన్నీ మాస్టర్

3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్‌సిస్టర్ (గ్యారంటీతో) నెలకు
రు. 10 వంతున చెల్లించి పొందండి. ఇండియాలో అన్ని గ్రామములకు, పట్టణములకు పంపగలము. ధర రు. 165/—
VISHAL AGENCIES
P.B, 2100- (APW) Delhi-7.

సరసమైన ధరకి వస్త్రాలు?
ట్విన్ టస్కర్
షిటింగ్‌లు-పాప్లిన్‌లు-గాబర్డిన్‌లు టస్సూర్‌లు మొదలైనవి
మధుర మిల్స్
మధురై, దక్షిణ ఇండియా
Bensons-1841 A-TEL

## రామాయణాన్ని ...

డికి కథ అప్పగించారు.

షూటింగ్ మొదలయ్యాక సెట్సుమీద అర్ధనగ్నంగా కనిపించిన అమ్మాయిలు, స్విమ్మింగ్‌పూల్‌లో యీతలు, స్టంటులూ, షైట్‌పాంటు వడకలూ చూసిన నారాయణ రెడ్డి—

'ఇవన్నీ యేమిటి?' ఇవన్నీ మన కథలో లేవే' అన్నాడు.

'బాబూ! మీ డబ్బుకంటే నేనెక్కువ పెట్టాను. డబ్బులు చే(కో)సుకోవటం యెట్లానో నాకు తెలుసు. హీరోగారు నాతో బాగా సహకరిస్తున్నారు. మీరూరుకోండి' అని నోరుమూశాడు.

పిక్చరు కనకవర్షం కురిపించింది. నూరు రోజులపండగ చేసుకున్నది గనక బ్రహ్మాండమైన సినిమా అన్నారు. 'చిత్రపరిశ్రమలో అపూర్వసృష్టి' అని అన్నాయి పత్రికలు. ఆర్థిక విజయం కళాసృష్టికి మారుపేరయి కూర్చుంది. నూరురోజుల పండుగ సందర్భంలో—

'ఈ నిర్మాతలు ముందు ముందు గూడా యిలాంటి ప్రయోజనాత్మక చిత్రాలే తీస్తారని ఆశిస్తున్నాను' అన్నారు ఆనాటిసభకు విచ్చేసిన మంత్రిగారు. నటీనటులు, డిస్ట్రిబ్యూటర్ 'యిది ప్రయోజనాత్మక చిత్రం' అని నొక్కివక్కాణించారు. మిగిలిన వక్తలందరూ అట్లాగే మాట్లాడారు.

రాజారావు, నారాయణరెడ్డి. 'ప్రయోజనాత్మక చిత్రం అంటే యిలాంటిదే కాబోల్ను'కున్నారు.

'ఇలాంటి సినిమాలే తీస్తా'మని హామీ యిచ్చారు. ఆ హామీని నెరవేర్చాలనే ప్రయత్నంలోనే వున్నారిప్పుడు మళ్లీ. 'వర్ధమాన నటుడు' ఒక నాటకం తీసుకుని ప్రదర్శిస్తూ కళాతృష్ణ తీర్చుకుంటున్నాడు.

* * *

అదొక ప్రయివేటుకంపెనీ. రామానుజరావు సరాసరి మేనేజింగ్ డైరెక్టరుగారి రూములో కెళ్లాడు. అప్పుడే తిరుపతినుంచి పోస్టులోవచ్చిన ప్రసాదం తీసి డైరెక్టరు గారి చేతిలో పెట్టాడు రామానుజరావు. డైరెక్టరు ప్రసాదం కళ్ళకద్దుకుని నోట్లో వేసుకుని—

'ఆం. ఫలానా పీఠాధిపతిగారు యెప్పుడు వొస్తున్నారో తెలుసుకున్నావా? ఈసారు వారిపీఠం మా యింట్లో దిగాలి. నీకా మావుయ్యస్వాములవారి శిష్యుడేకదా...ఆయనకివ్వాళే వుత్తరం వ్రాయి...' అన్నాడు.

'ఇంతవరకూ ఆగటమే? భలేవారే... ఎప్పుడో నే వుత్తరం వ్రాశాను... మరి సింహాచలం బయల్దేర్తామా' అంటూ లేచాడు రామానుజరావు.

'ఆహాఁ...యీ వక్క సంతకం పెట్టేసి...' అని లేచి నిలబడి ఒక సంతకం పారేసి బయటకు బయల్దేరాడు మేనేజింగ్ డైరెక్టరు.

గవర్నమెంటుకు పంపాల్సిన లెక్కలు, యినకంటాక్సు సంగతులు జాగ్రత్తగా చూసుకుంటూ, సప్లయ్యర్సు వ్యవహారాలు క్షుణ్ణంగా అర్థంజేసుకుంటున్న ఛార్టర్డు ఎకౌంటెంట్ శివాజీరావుగా కుండా, రామానుజరావు మరునటి నెలలో మదురై బ్రాంచికి మేనేజరుగా వెడుతుంటే ఆఫీసులోని అందరూ మొదట ఆశ్చర్యపడినా తర్వాత—

'అవున్లే మరి!!' అనుకున్నారు.

* * *

వైస్‌ఛాన్సిలర్ గదిని విద్యార్థులు చుట్టుముట్టారు. ఇప్పటికి అయిదుగంటల్నుంచీ ఆయనను బయటకు రానివ్వలేదు. ఆయనకూడా వీళ్లని లోపలకు రానివ్వకుండా తలుపు గడియ పెట్టుకుని కూర్చున్నాడు.

విద్యార్థులు రెండు కొబ్బరికాయలు దగ్గర పెట్టుకుని కూర్చున్నారు. వైస్‌ఛాన్సిలర్‌గారి తలమీద వాటిని శ(భ)క్తితో కొట్టాలనే వుద్దేశ్యంలో వున్నారు. ఇంతకూ వైస్‌ఛాన్సిలర్‌గారు చేసిన అపచారం యిది: ఆ క్రిందటిరోజున విద్యార్థులందరో పిక్నిక్ ప్రోగ్రాం వేసుకుని యూనివర్సిటీ వారి చిన్నకారుని కూడా యివ్వమన్నారు. 'యూనివర్సిటి గ్రాంట్స్ కమిషన్' నుంచి కొందరు వస్తున్నారు గనుక చిన్నకారు వారికి కావాలని, యూనివర్సిటీ బస్సుమాత్రం యిచ్చి పంపారు వైస్‌ఛాన్సిలర్. కానీ విద్యార్థులు పిక్నిక్‌నుంచి తిరిగి వచ్చిన తర్వాత కారు 'గెస్ట్‌హవుస్' దాటి బయటకు రాలేదని, 'గెస్టుహవుస్'లోకి యే అతిథీ రాలేదని తెల్సుకున్నారు. ఈ రెండు విషయాలూ నిజమే. అనివార్య కారణాలవల్ల ఢిల్లీనుంచి

రావలసినవారు తమ ప్రోగ్రాంను చివరి క్షణంలో రద్దు చేసుకొనడమే అందుకు కారణం.

'మనకు కారు ఇవ్వటానికి ఇష్టం లేకనే ఇలాపని చేశాడు వైస్‌ఛాన్సిలర్' అని తీర్మానించుకున్నారు విద్యార్థులు. ఈ కారణంతోనే సమ్మెచేస్తే బాగుండదని, మరో నాలుగు కారణాలు చేర్చి సమ్మె ప్రారంభించారు విద్యార్థులు.

వైస్‌ఛాన్సిలర్‌గారు తన గదిలోనుంచి అనంతమూర్తితో మాట్లాడారు. అనంతమూర్తి ఆ యూనివర్సిటీలోని ఒక డిపార్టుమెంటులో రీడర్‌గా పనిచేస్తున్నాడు. అనంతమూర్తికి విద్యార్థులలో పలుకుబడి యెక్కువ. విద్యార్థులలో పలుకుబడి సంపాదించటం రెండువిధాల జరుగుతూ వుంటుంది. చదువు బాగా చెప్పే ప్రొఫెసర్లంటే విద్యార్థులకు గౌరవం యెక్కువ. కానీ ఇలా గౌరవం చూపించేవారు యాభైశాతం వరకూ మాత్రమే వుంటారేమో. విద్యార్థులందరి 'ప్రాపకం' సంపాదించాలంటే 'ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్'లో పాల్గొంటూ వుండాలి. ఈ రెండో కోవకు చెందినవాడు అనంతమూర్తి. ఆమధ్యతగాడేదో వుద్యోగానికి అప్లయ్‌జేస్తూ 'ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్' అన్నచోట 'టీజింగ్' అని వ్రాశాడుట.

విద్యార్థులేదన్నా అలజడి మొదలెడితే, అనంతమూర్తి —

'ఊఁ...కానివ్వండి. ఇవ్వాళ రెండు హొటళ్ళన్నా పగలగొట్టకుండా తిరిగి రాకండి' అనేవాడు. దాంతో విద్యార్థులు అనంతమూర్తిని భుజాలమీద కెక్కించుకుని మోసేవారు. విద్యార్థులకు దగ్గరగా రావాలనే ప్రయత్నంలో అనంతమూర్తి వుపయోగించే మరోదారికూడా వుంది. విద్యార్థులు తనగది కొచ్చినప్పుడు—

'ఫలానా ప్రొఫెసరెట్లా చెపుతాడోయ్? ...వాడిసంగతి నాకు తెలుసోయ్; లాజీఫెలో ...క్లాసులోంచి మోసి పారెయ్యండి...వొదిలి పోతుంది' అని విద్యార్థులకి సిగరెట్లిచ్చి తనూ కాలుస్తూ రూము యెగిరిపోయేలా నవ్వుతాడు అనంతమూర్తి.

వీటన్నిటిద్వారా అనంతమూర్తి విద్యార్థులకు 'రింగులీడర' య్యాడు. యూనివర్సిటీలో యే 'ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీ' జరిగినా మోటారుసైకిలు, దానిమీద అనంతమూర్తి ప్రత్యక్షంగాక తప్పదు. అలాంటి సమయాల్లో మోటారుసైకిలు వెనకాల విద్యార్థులను యెక్కించుకుని తిరుగుతూ వుంటాడు.

వైస్‌ఛాన్సిలర్‌గారి మొరవిని మోటార్ సైకిల్‌మీదొచ్చాడు అనంతమూర్తి. వచ్చి సిగరెట్టు వెలిగించి, సిగరెట్టుపెట్టె ఒక విద్యార్థి చేతిలోబెట్టి—

'ఏమిటి విశేషం?' అన్నాడు. అంతా విని,


'ఈ కొబ్బరికాయలేం సరిపోతయ్?! పి. టి. ఐ. ఆఫీసుకెళ్ళి రెండు ఇనప గుళ్ళు తీసుకురాక పొయ్యారు!! ఈ దెబ్బతో యూనివర్సిటీకి ముసిలాడిపీడ వొదిలిపోయేది' అని ఫెళ్ళున నవ్వాడు అనంతమూర్తి. విద్యార్థులందరూ పకపక నవ్వి 'హోయ్' అంటూ అరిచారు. గదిలోంచి ఈ అరుపులు విన్న వైస్‌ఛాన్సిలర్‌గారి గుండెల్లో రైళ్ళు పరుగెత్తినయ్.

నాలుగైదు సిగరెట్లు కాల్చాక కాస్సేపవీ ఇవీ మాట్లాడి, కారు ఇవ్వకపోవటానికి కారణం వైస్‌ఛాన్సిలర్ కాదనీ, అందుకు కారణం నలుగురు ప్రొఫెసర్లనీ చెప్పి వాళ్ళపేర్లు కూడా చెప్పాడు అనంతమూర్తి. ఈ నలుగురూ రిసర్చి బాగా చేస్తారనీ, చదువు బాగా చెపుతారనీ వీళ్ళంటే అనంతమూర్తికి కోపం. తనకి లేని శక్తులను యితర్లలో చూస్తే మనిషికి వాళ్ళమీద అసూయ కలుగుతుంది; అసూయ క్రమక్రమంగా ద్వేషంగా మారుతుంది. అనంతమూర్తికి ఆ ప్రొఫెసర్లంటే కోపానికి కారణం యిదే.

విద్యార్థులకీ విధంగా మరో శత్రువును చూపించి వైస్‌ఛాన్సిలర్‌ను కారులో ఇంటి వద్ద దింపి వచ్చాడు.

...కొన్నాళ్ళ తర్వాత అనంతమూర్తి డిపార్టుమెంటులో ప్రొఫెసర్‌పోస్టుకు అడ్వర్టయిజ్‌మెంటొచ్చింది. అనంతమూర్తి ఒకసారి వైస్‌ఛాన్సిలర్‌ను కలిసినప్పుడు అతగాడన్నాడు—

'అనంతమూర్తీ' ఇంటర్వ్యూ తేదీ వచ్చేలోగా రెండు మూడు పేపర్లు ఇండియాలోని ఒక మోస్తరు జర్నల్‌లోనయినా పబ్లిష్‌చెయ్యి...నీకు పేపర్సేవీ లేవు. మరి డాక్టర్ రామశర్మ కూడా అప్లయ్ జేశాడు (రామశర్మ కూడా అనంతమూర్తి పని చేసే డిపార్టుమెంటులోనే రీడర్‌గా వుంటున్నాడు) అతగాడిప్పటికి చాలా పేపర్లు ఇండియన్ జర్నల్సులోనూ, ఫారిన్ జర్నల్సులో కూడా పబ్లిష్ చేశాడు. అతగాడి దగ్గర అయిదారుగురు పిహెచ్. డి డిగ్రీలు కూడా తెచ్చుకున్నారు ... నువ్వు కనీసం పేపర్లన్నా పబ్లిష్ చెయ్యకపోతే



ఉన్నాయా అని.

'నాకు తీరికెక్కడిదండీ? ... యూనివర్సిటీలో ప్రతి ఫంక్షనూ నా చేతి మీదుగా జరగాల్సిందేగదా!...ఇంకా రిసెర్చికెక్కడ గైడ్ చెయ్యను? ఆ పబ్లికేషన్ బాధలు కూడా నేను పడలేను. అంతగా పేపరు కావాలంటే ఒక 'రెవ్యూ ఆర్టికల్' మా డిపార్ట్‌మెంటునుంచొచ్చే స్టూడెంట్స్ మేగజైన్‌లో వేయిస్తాను. ఇలాంటవసరం వొస్తుందనే రెండేళ్ళనాడీ మేగజైనుని చాలా కష్టపడి మొదలుపెట్టించా...దీన్ని మించి పబ్లికేషన్ అని నన్ను చంపకండి. మీరు మన యూనివర్సిటీలోనే ఒక ప్రెస్ పెట్టించండి. అప్పుడు పేపర్లెందుకు? పుస్తకాలే పబ్లిష్ చేస్తాను; యిప్పటికే చాలా పుస్తకాల్లోంచి యేరి రాసిన 'టీచింగ్ మెటీరియల్' వుంది. దాంతో పది పుస్తకాలు ప్రింటు చేసుకోవచ్చు.....వీటి సంగతెందుగ్గానీ...అన్నట్టు ... స్టూడెంట్సులో యిప్పుడు అలజడి చాలా యెక్కువగా వున్నట్టు వార్తలొస్తున్నాయ్. ఏ క్షణానా స్ట్రైకునా వాళ్ళు సమ్మె మొదలుపెట్టొచ్చు; నేనా విషయాలు చూసుకోవద్దూ?' అన్నాడు అనంతమూర్తి.

ఈ చివరి మాటలు విన్న వైస్‌ఛాన్సలర్ పేపర్ పబ్లికేషన్ సంగతి మళ్ళీ అనంతమూర్తిని అడగలేదు; అప్పుడేగాదు...ఇంటర్వ్యూలో కూడా అడగలేదు.

అనంతమూర్తి ప్రొఫెసరైన నాలుగు నెలలకు రీడర్‌గానె వున్న డాక్టర్ రామశర్మ రిజైన్‌చేసి అమెరికా వెళ్ళి అక్కడొక యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా చేరాడు.

* * *

దేశంలోని అన్ని శాఖల్లోనూ 'స్టాండర్డ్సు' పడిపోయినవనే విషయం అందరూ అనుకుంటున్నదే. పేపర్లలో వ్రాస్తున్నారు; వుపన్యాసాలిస్తున్నారు. అసలింతకూ దీని క్కారణం యేమిటి?

గాత్ర సంగీతానికి ప్రక్క వాయిద్యాలు అందాన్ని తెస్తాయి. ప్రక్క వాయిద్యాలు గాత్రాన్ని మింగివేసి తామే మ్రోగుతుంటే కనేది రసాభాసవ్వక తప్పదు.

సుబ్బారావు 'ఆటల కమిటీ'కి ఛైర్మన్ అవ్వదగినవాడు; చెయ్యకోవాల్సిందే. కాని చదువుకోని సుబ్బారావువల్ల మరో వ్యక్తికి చదువుకునే అవకాశం యెందుకు పోవాలి ?

## రామాయణాన్ని ...

ఆశ్రిత పక్షపాతాలూ, లంచాలూ...వీటి సంగతొదిలివేసినా, అసలు యెన్నుకునే పద్ధతిలోనే యెక్కడో లోపం వుంది. 'ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్', 'హాబీలు' మొదలైనవి తగు మాత్రంగా వుంటే నయం అని అనుకుని ప్రవేశపెడితే అవే ముఖ్యార్హతలుగా పరిగణించబడుతున్నయ్. తోక శరీరాన్నే విదిలించికొడుతోంది. తలాతోక తెలీకుండా తయారవుతున్నయ్ వ్యవహారాలు.

అనంతమూర్తికి హాయిగా హోస్టలు వార్డెనుపదవి కట్టిపెట్టండి. ఎవడన్నా ఫిర్యాదుచేసే చెప్పుచ్చుకుని కొట్టండి. అతగాడాపదవిలోవుంటూ, విద్యార్థులకు అతిసన్నిహితంగా వుంటూ, వాళ్ళమధ్యన వుంటూ, వాళ్ళతో తింటూ తిరుగుతూ, వాళ్ళని, వాళ్ళద్వారానూ తింటూ వార్డెను పదవికి చాలా న్యాయం చేకూరుస్తాడు. (కా) వార్డెనవ్వతగ్గవాడు గనక ప్రొఫెసరవ్వదగ్గవాడని నిర్ణయిస్తే అన్యాయంకాదూ? న్యాయవాదిగా ప్రసిద్ధికెక్కాడని చీఫ్ సర్జన్‌గా వెయ్యొచ్చునా?

మనుష్యులకు విలువకట్టే విధానాల్లో కల్తీ జరిగిపోయింది. ఈకల్తీవల్ల యిలాంటి మనుష్యులు పైకివస్తున్నారో, లేక యిలాంటి మనుష్యులవల్ల యీ కల్తీ విధానాలు అమలులోకి వస్తున్నయ్యో తేల్చటం కష్టం. ఇదొక విషవలయం. ఇదిలా తిరుగుతూనే వుంటుంది.

స్వతహాగావున్న విలువకంటె కృత్రిమంగా ఆపాదించుకున్న విలువ యెక్కువైపోయి స్వతహాగా యెక్కువ విలువచేసే వ్యక్తులు రంగంనుంచి నిష్క్రమిస్తున్నారు. ఎన్నాళ్ళు సాగుతుందీ 'గ్రేషామ్ సిద్ధాంతం'?...ఏమో మరి!

'పాపులారిటీ'ని 'ఎఫిషియన్సీ'గా తీసుకుంటున్నంతవరకు పరిస్థితులిట్లాగే వుంటయ్. ఈ రెండు ఒకదానికొకటి మారుపేర్లన్న భావం బలిసిపోయింది. కాని యీ రోజుల్లో యీ రెండింటికీ మధ్య యెన్నో యోజనాల దూరం వుంది. అర్ధనగ్నంగా నృత్యంచేసే తారకు 'పాపులారిటీ' వుంది. నటనాకౌశలం నవరసాల జీర్ణించుకున్న నటీమణికి 'పాపులారిటీ' లేదు. నిర్ణయించే వారి జ్ఞానేంద్రియాలలోనే యేదో లోపం వుంది. ఆ లోపం యెప్పుడొచ్చిందీ, యెట్లా బాగుచెయ్యాలన్నదే అర్థంగావటం లేదు. అస్తవ్యస్తంగా తయారైన యీనాటి పరిస్థితులకు ధర చెల్లించేది ముందుతరాల వారు. వారి జీవనవిధానం యెంత సమర్థవంతంగా వుండాలన్న సంగతి నిర్ణయించే హక్కు మనకులేదు.

సంస్థకూ, సంఘానికీ, దేశానికీ ప్రతి వ్యక్తీ కావాలి. ఇది వొప్పుకుని తీరాల్సిన విషయం. కాని ప్రతివ్యక్తికీ ఒకస్థానం వుందీ ప్రపంచంలో; దయచేసి ఆ వ్యక్తి నక్కడే వుంచండి. ఒకవిషయంలో అతడు ప్రజ్ఞ చూపిస్తే దానాధారంగా తీసుకుని మరొక విషయంలో అతగాడికి బహుమానం యివ్వకండి—కాని అలా వినేరంటారా? అందువల్ల యిచ్చేవ్యక్తికీ, పుచ్చుకునే వ్యక్తికీ వచ్చేదే తప్ప పోయేదేం లేదు. కాని దేశంమాటేమిటి ??

## నిద్ర - నిజాలు

అర్ధరాత్రికి ముందు పట్టే నిద్ర ఎంతో గాఢమైనదనీ, ఆరోగ్యకరమైనదనీ అందరూ అనుకుంటుంటారు. కాని జర్మనీలోని వైద్య పత్రిక 'సెలెక్ట్' ప్రముఖ డాక్టర్లతో జరిపిన ఇంటర్వ్యూలవల్ల అలా ఉండాలన్న నియమం ఏమీలేదని తేలింది. నిద్రపై పరిశోధనలు చేసిన ఈ డాక్టర్ల అభిప్రాయం ప్రకారం మనుష్యులలో ఉదయం నిద్రపోయేవారూ, సాయంత్రం రాత్రి నిద్రపోయేవారని రెండు రకాలు ఉన్నారు. ఇది వారి వారి శరీరతత్వంపై ఆధారపడి ఉంటుంది.

మామూలుగా నిద్రలో మొదటి కొన్ని గంటల సమయం చాలా విశ్రాంతికరమైనటువంటిది, అది అర్ధరాత్రికి ముందైనా, తర్వాతైనాసరే. అసలు మనిషికి చాలినంత నిద్ర ఉండాలి. ప్రతివ్యక్తీ రోజుకి 7, 8 గంటలసేపు నిద్రపోవటం అవసరం.

బుద్ధి కుశలతని ఉపయోగించి పనిచేసే వారికి ఎక్కువ నిద్ర అవసరం. అప్పుడే వారి శరీరం తిరిగి మామూలు పరిస్థితికి వస్తుంది. అలాంటివారు ఉదయం ఆలస్యంగా లేస్తుంటారు. వారిని మామూలుగా తెల్లవారు జామునే లేపితే వారికి విశ్రాంతి కరువవుతుంది.

ఐక్మన్ (ట్రిబ్యూన్ 13–4–72)